www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 29 | జనవరి | 2025
పేజీలు 8

# చిరస్మరణీయుడు యాసా శ్రీను




-పేదలకు భూములు పంచింది సిపిఐ నాయకత్వంలోనే..
-కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

2 లో




- పెరిగిన పెనిమిటి పెత్తనం
- మూడు గ్రూపులు.. ఆరుగురు నేతలు
- సత్తుపల్లి కాంగ్రెస్‌లో సంక్లిష్ట స్థితి

# గెలిపించిన తృప్తిలేదు..!



హ్యాట్రిక్ విజయం సొంతం చేసుకున్న వ్యక్తిని ఓడించేందుకు చాలా కష్టపడ్డాం. సర్వశక్తులు కూడదీసుకుని అందరిని కలుపుకుని గెలుపు కోసం శ్రమించాం. ఇప్పుడు ఆ తృప్తి లేదు. ఎవరు పెత్తనం చేస్తున్నారో, ఎవరు అధికారం చేలాయిస్తున్నారో అర్థం కాని స్థితి. అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అన్న సామేత మా పరిస్థితికి అచ్చు అతికినట్లు సరిపోతుందని కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. గ్రూపుల నడుమ అధికారులు కొందరు నలిగిపోతుండగా బతకనేర్చిన అధికారులు కాస్తా దండిగానే సర్దుకుంటున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని 10 నియోజక వర్గాల్లో ఏకైక మహిళా శాసనసభ్యురాలు ఉన్న సత్తుపల్లిలో పెనిమిటి పెత్తనం పెరిగిందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇద్దరు మంత్రులు మరి కొందరు కాంగ్రెస్ నేతల గ్రూపుల నడుమ కాంగ్రెస్ సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నది. పరిస్థితిని చక్కదిద్దకపోతే స్థానిక పోరులో పార్టీ చతికిలబడక తప్పదన్న భావన వ్యక్తమవుతుంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

# త్రిష బ్యాటింగ్ అదుర్స్

-అండర్ 19 వరల్డ్ కప్‌లో పరుగుల వరద
-భద్రాచలంలో మిన్నంటిన సంబురాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం పట్టణానికి చెందిన యువతీ తన బ్యాటింగ్‌తో విశ్వ వేదికపై ఒక కొత్త రికార్డును సృష్టించింది. 53 బంతుల్లో 110 పరుగులు సాధించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. మహిళా టి 20 అండర్ 19 వరల్డ్ కప్‌లో ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న మహిళల అండర్ 19 టి 20 వరల్డ్ కప్‌లో భాగంగా భారత్, స్కాట్లాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో త్రిష పరుగుల వర్షం కురిపించింది. 53 బంతులను ఎదుర్కొన్న త్రిష 110 పరుగులు చేయగా ఇందులో నాలుగు సిక్స్‌లు, 13 ఫోర్లు ఉన్నాయి. భద్రాచలంకు చెందిన ఈ తెలుగమ్మాయి వరల్డ్ రికార్డు సాధించడంతో యావత్ దేశం హర్షాతిరేఖలు వ్యక్తం చేసింది. స్వగ్రామం భద్రాచలంలో సంబురాలు మిన్నంటాయి. చిన్ననాటి నుండి క్రికెట్‌పై ఆసక్తి పెంచుకున్న త్రిష తండ్రి రామిరెడ్డి వద్ద క్రికెట్ ఓనమాలు నేర్చుకుంది. స్కూల్ దశలోనే క్రికెట్ టోర్నమెంట్స్‌లో పాల్గొంటూ ప్రతిభ చూపుతూ అండర్



19కు ఎంపికైంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మేటి క్రికెటర్‌గా ఎదుగుతుంది. త్రిష ప్రపంచ రికార్డు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. భద్రాచలంలో క్రికెట్ అభిమానులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జయహో భారత్ త్రిష సూపరంటూ ర్యాలీ సాగింది. జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు త్రిషను అభినందించారు.

## పెరిగిన దొంగతనాలు..
# లాకర్లకు డిమాండ్

-దొంగతనాలు నిరోధించేందుకు పోలీసుల వ్యూహం
-ఫలితమివ్వని సిసి ఫుటేజ్‌లు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మంజిల్లాలో దొంగతనాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రెండు రోజుల క్రితం పాల్వంచ పట్టణం నవభారత్ కాలనీలో జరిగిన దొంగతనం సంచలనం సృష్టించింది. పెద్ద మొత్తంలో దోపిడీ జరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సిసి ఫుటేజీలు ఉన్న దొంగలను గుర్తించడానికి వీలు పడటం లేదు. ఎత్తుకు పైఎత్తు అన్నట్లుగా దొంగలు వ్యవహరిస్తున్నారు. ముసుగులతో ఇండ్లలో జొరబడుతుండడంతో సిసి ఫుటేజీ ఏ సమయంలో వచ్చారు, ఎటువైపు వెళ్లారు అనేది తప్ప దొంగలు ఎవరో గుర్తించేందుకు వీలుపడటం లేదు. ఇక దొంగలు ఇంట్లో ఉంటే ఓ రీతిన, లేకుంటే మరో రీతిన దొంగతనాలు జరగడంతో బంగారం, నగదు ఇంట్లో ఉంచుకునేందుకు జంకుతున్నారు. బ్యాంకులో దాచుకుంటే అవసరమైనప్పుడు తెచ్చుకోవచ్చునన్న భావన పెరిగిపో



తుంది. దీనితో బ్యాంక్ లాకర్లకు డిమాండ్ పెరుగుతుంది. నవభారత్ కాలనీలో దొంగతనం తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లాకర్ల డిమాండ్ దృష్ట్యా ఓ బ్యాంక్ అత్యవసరంగా ప్రత్యేక లాకర్లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఇదిలా ఉండగా ఉమ్మడిజిల్లా పోలీస్ యంత్రాంగం దొంగతనాన్ని అరికట్టేందుకు వ్యూహరచనతో ముందుకు సాగుతుంది. తరచూ దొంగతనాలు జరుగుతుండటం, దొంగలు స్థానికులు కాదన్న ప్రచారం జరుగుతన్న నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు.

# గెలిపించిన తృప్తి లేదు..

ప్రజాపక్షం/ఖమ్మం : మూడు దఫాలు వరుస ఓటమి తర్వాత కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడాల్సి వచ్చింది. సమకాలీన రాజకీయాలను అవపోసన పట్టి తదనుగుణంగా వ్యవహరించే వెంకటవీరయ్యను ఓడించేందుకు ఎంఎల్ఎ భర్త డాక్టర్ గారు మంచోడు అన్న ప్రచారం కలిసి వచ్చింది. కాని మంచోడు అన్న వ్యక్తీకరణ మారడానికి ఏడాది కూడా పట్టలేదు. 2023 ఎన్నికల్లో సత్తుపల్లి శాసనసభ స్థానం నుంచి గెలుపొందిన మట్టా రాగమయి కార్యక్రమాల్లో పాల్గొంటూ అధికారులను సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నా ఎక్కడో అపశృతి వినపడుతుంది. అధికార యంత్రాంగంపై ఎంఎల్ఎ భర్త పెత్తనం పెరిగిందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని, మా వాళ్లు వస్తున్నారు ఆ పని చేయండి అంటూ హుకుం జారీ చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో ఇల్లందు శాసన సభ్యురాలికి సంబంధించి ఇలాంటి ఆరోపణలు వినరావటం ఆతర్వాత ఫలితం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా సొంత పార్టీలోనే అసమ్మతి రాగం వ్యతిరేకతకు శృతి అందిస్తుంది. పార్టీ మొత్తం గ్రూపులుగా విడిపోయింది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు వేరు వేరు వర్గాలుగా కొనసాగుతుండగా కల్లూరు మండలంలో కొందరు మంత్రి శ్రీధర్‌బాబు వర్గమంటూ బయలుదేరారు. కార్పోరేషన్ ఛైర్మన్ల అనుచరులు ప్రత్యేక వర్గంగానే రాజకీయాలు నెరుపుతున్నారు. మూడు గ్రూపులు ఆరుగురు నేతలు అన్న చందంగా ఉన్న పార్టీలో రెండు మార్కెట్ కమిటీల ఎంపిక అసమ్మతికి బీజం వేసింది. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన వారికి పదవులు అంటకట్టడం పార్టీలోకి కొత్తగా వచ్చిన వారి పెత్తనం పెరగడం కూడా పార్టీలో అంతర్గత రగడకు దారి తీస్తుంది. మండలాల్లో ప్రతిపక్ష, అధికార పక్ష పాత్రలను కాంగ్రెస్ నేతలే పోషిస్తుండటం గమనార్హం. గెలుపు కోసం ఆహర్నిశలు కష్టపడిన వారు ప్రేక్షకులుగా మారిపోగా ఇప్పుడు గెలుపులో పాత్రలేని నేతల హడావుడి పెరిగింది. ఎంఎల్ఎకు రాజకీయ అనుభవం లేకపోవడంతో ప్రతి ఒక్కరూ జోక్యం చేసుకుంటూ అసలు వ్యవహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఎవరు ఏమి చేస్తున్నారో, ఎవరి సిఫార్సు ఎవరి కొరకో తెలియని గందరగోళ స్థితి నెలకొంది. మహిళా శాసన సభ్యురాలిగా మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజక వర్గంపై తనదైన ముద్రవేసే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకో ఆ దిశగా సాగడం లేదన్న వాదన వినపడుతుంది. బహుముఖ నాయకత్వంతో లాభం కంటే నష్టమే ఎక్కువన్న వాస్తవాన్ని నిరంతరం గుర్తుంచుకోవాలి. సహాయకులుగా వివిధ హోదాలలో పనిచేస్తున్న వారు బదనాం చేస్తున్నారన్న తీవ్ర ఆరోపణలు వినవస్తున్నాయి. చివర కులం తోక ఉండి ఎంఎల్ఎ దగ్గర పనిచేస్తున్న ఓ వ్యక్తి కులం పేరుతో పెద్ద ఎత్తున పైరవీలకు తెరలేపాడన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక ఎన్నికల ముందు వీటిని సరిదిద్దుకుంటే సానుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

# చిరస్మరణీయుడు యాసా శ్రీను

ప్రజాపక్షం/కొణిజర్ల : ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడి హంతకుల దాడిలో హత్యకు గురైన యాసా శ్రీను ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయుడుగా నిలిచాడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతురావు అన్నారు. మండల పరిదిలోని రామనర్సయ్యనగర్‌లో కంపసాటి వెంకన్న అధ్యక్షతన మంగళవారం జరిగిన యాసా శ్రీను 19వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాలకు వేలాది ఎకరాలు భూమిని పంపిణీచేసిన ఘనత నాటి కమ్యూనిస్టు యోధులకు దక్కిందని తెలిపారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, పక్కా ఇండ్లు, పెన్షన్‌లు అర్హులందరికి ఇవ్వకుండా మౌళిక సదుపాయాలలో తెలంగాణ వెనుకబడిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అర్హులైన వారందరికి పథకాలు వర్తింపచేయాలనిపేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు వారికి తగిన రీతిలో బుద్ధి చెపుతారని అన్నారు. పేదల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడు ముందువరుసలో ఉంటుందని అన్నారు. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, మహిళాసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, సిపిఐ నాయకులు ముత్తయ్య, గుగులోత్ శ్రీను, సోనా, భూక్యా శోభన్‌బాబు, ధర్మసోత్ లక్క్య, కృష్ణ, సత్యావతి, యాసా వెంకటనర్సమ్మ, సలీంఖాన్, వెంకటేశ్వర్లు, కనకమ్మ పాల్గొన్నారు.

# లాభదాయక ఆయిల్ పామ్ సాగు చేయాలి

## -చింతగుర్తిలో ఆయిల్ పామ్‌ను పరిశీలించిన కలెక్టర్





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మంజిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథ పాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటలను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలను సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంటలు వేశారు. అంతర పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట ఏడాదికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ మొదటి నాలుగేళ్ల వరకు అంతర పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు లాభపడతారని నాలుగు సంవత్సరాల తర్వాత నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందన్నారు. ఏడవ సంవత్సరం నుంచి పూర్తి స్థాయి పంట వస్తుందని రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని ఇతర రైతులు కూడా పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. పామాయిల్ పంట కోత యంత్రాలు సబ్సిడీపై అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. గోద్రెజ్ అగ్రివేట్ లిమిటెడ్ ద్వారా 1000 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట ఉంటే రైతులకు లాభమయ్యేవిధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో అర ఎకరం వరకు లీజుకు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునీక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణకు గురయ్యాయని రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణకు సంబంధించి ఫిబ్రవరి 15 లోపు నివేదిక అందించాలని తహసీల్దార్, ఆర్ఐలను ఆదేశించారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి జి. నగేష్, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఏవో ఉమామహేశ్వరరెడ్డి, గోద్రెజ్ సంస్థ బాధ్యులు రామకృష్ణ, టిసిఎంఐ పి. నాగమణి, ఏఈవో శిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

# కొరిపల్లి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరానికి చెందిన కొరిపల్లి శ్రీనివాస్‌కు డాక్టర్ ప్రదానం చేశారు. వేద సంహిత మెమోరియల్ ట్రస్టు ద్వారా చేసిన సేవలకు న్యూలైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో న్యూలైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఫౌండర్ బిషప్ పాలంగి జోసెఫ్ చేతుల మీదుగా కొరిపల్లి శ్రీనివాస్ డాక్టరేట్‌ను అందుకున్నారు. కొరిపల్లి శ్రీనివాస్‌కు కూతురు వేద సంహిత ఐదేండ్ల క్రితం మరణించింది. ప్రేమగా పెంచుకున్న కూతురు చనిపోవడంతో ఆమె పేరు మీద సాయం చేయాలని వేద సంహిత మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేసి ఆ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టారు. చేసిన సేవలకు గాను డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టరేట్ ప్రధానంతో మరింత సేవ చేయుటకు బాధ్యతను పెంచిందన్నారు. తల్లిదండ్రులు కొరిపల్లి వెంకయ్య, వెంకటమ్మ, వేదసంహిత (కెవివివి) మెమోరియల్ ట్రస్టు ద్వారా వారి జ్ఞాపకార్థం సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

# కోలాహలంగా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఎన్నికలు

## -వెంకట్ ప్యానెల్ విజయం





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మంజిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు కోలాహలంగా సాగాయి. మంగళవా రం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఎన్నికల్లో మారగాని వెంకట్ ప్యానెల్ 254 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ప్యానెల్ విజయానికి తోడ్పాటునందించిన ఫోటోగ్రఫీ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ తరుపున ఫోటో భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తానని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఎన్నికలనేవి ఒక రోజు మాత్రమేనని ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అసోసియేషన్ అందుబాటులోఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు నాగరాజు దేవర, కమటం రఘు, సిఎంసి శ్రీనివాస్, లాస్య అంజి, అరుణ్, ఎస్‌కె బాబా, మేఘన, శ్రీనివాస్, వీరన్న, అన్ని మండలాల ఫోటోగ్రాఫర్లు, ఫోటోగ్రఫీ శాశ్వత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయల అరెస్టు

ప్రజాపక్షం/చంద్రుగొండ: పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలో తిప్పనపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు నగదు, మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కోడిపందాలకు పాల్పడుతున్న వారి సమాచారం తెలిసిన వారు 100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

# కాంగ్రెస్‌తోనే పల్లెలు అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : కాంగ్రెస్‌తోనే పంచాయతీలు అభివృద్ధి సాధ్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం కేంద్రంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామానికి సీసీ రహదారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు పథకాలు అన్ని వర్గాల వారికి అందిస్తుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ లబ్దిదారుడు కు పథకాలు అందించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తో పాలేరు లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లువంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కుక్కల హనుమంతరావు, మైశా శంకర్, జెర్రిపోతుల అంజిని, షర్పుద్దీన్, దోసపాటి శేఖర్, కె.మల్లయ్య, వడ్డె జగన్, సామాల కోటేశ్వరరావు, పి.రాంభాస్కర్, మన్నె రవి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్.. 11లారీలు సీజ్



ప్రజాపక్షం / పాల్వంచ : చర్ల మండల పరిధిలోని పలు ర్యాంపుల నుండి ఓవర్ లోడ్‌తో వస్తున్న ఇసుక లారీలను పాల్వంచ మండల పరిధి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం మైనింగ్, ఆర్టిఏ, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఓవర్‌లోడ్‌తో వస్తున్న 11 ఇసుక లారీలను పట్టుకొని పాల్వంచ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# ఆ గ్రామాల్లో నాలుగు పథకాలు అమలు

**-ఖమ్మంజిల్లాలో 20 గ్రామాలకు అందిన పథకాలు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టిన నాలుగు పథకాలకు సంబంధించి రైతు భరోసా ఆ గ్రామాలకు సంబంధించిన రైతుల ఖాతాల్లో జమైంది. ఖమ్మంజిల్లాలోని 20 మండలాల్లో మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి అక్కడ నాలుగు పథకాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అమలు ప్రారంభమైంది. కూసుమంచి మండలంలోని ధర్మతండా, రూరల్ మండలంలో ఆరెంపుల, నేలకొండపల్లి మండలంలోని కొంగర, తిరుమలాయపాలెం మండలంలోని ఎలువారిగూడెం, రఘునాథపాలెం మండలంలోని మల్లేపల్లి గ్రామాల్లో పథకాలు అమలు జరుగుతున్నాయి. బోనకల్ మండలంలోని గార్లపాడు, ఎర్రుపాలెం మండలంలోని రాజు దేవరపాడు, చింతకాని మండలంలోని రేపల్లేవాడ, మధిర మండలంలోని చిలుకూరు, ముదిగొండ మండలంలోని ఖానాపురం, ఏన్కూరు మండలంలో రేపల్లేవాడ, కొణిజర్ల మండలంలో చిన్నగోపతి, వైరా మండలంలో పుణ్యపురం, సింగరేణి మండలంలో కొత్తతండా, కామేపల్లి మండలంలో పొన్నెకల్లు, వేంసూరు మండలంలో చిన్నమల్లెల గ్రామాల్లో పథకాలు ప్రారంభమైంది. పెనుబల్లి మండలం రామచంద్రాపురం, కల్లూరు మండలం తూర్పులోకారం, సత్తుపల్లి మండలం కొత్తూరు, తల్లాడ మండలం కొడమటిమెట్టలో ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి మండలం కొత్తూరులో అత్యధికంగా 135 ఇండ్లను కేటాయించగా అతి స్వల్పంగా కొంగర గ్రామంలో 28 ఇండ్లను కేటాయించారు. నూతన రేషన్ కార్డులకు సంబంధించి అత్యధికంగా చిన్నగోపతి గ్రామంలో 114 కేటాయించగా అత్యల్పంగా గార్లపాడు కేలం 16 రేషన్‌కార్డులను మాత్రమే అందజేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి అత్యధికంగా ఆరెంపుల గ్రామంలో 135 మందికి వర్తింపజేయగా తూర్పులోకారంలో కేవలం నలుగురికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించారు. రైతుభరోసాకు సంబంధించి అత్యధికంగా రాజుదేవరపాడులో 2,188 ఎకరాలకు రైతు భరోసా అందించగా అతిస్వల్పంగా తూర్పులోకారంలో 85 ఎకరాలకు మాత్రమే రైతు భరోసా అందించారు.

# గొప్పలు చెప్పారు.. ప్రజలకు తిప్పలు తెచ్చారు...

**-ప్రజలకు రంగుల ప్రపంచం చూపిస్తామని అంధకారంలోకి నెట్టారు**
**-ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి మోసం చేస్తున్నారు**
**-విలేకరుల సమావేశంలో జడ్పి మాజీ చైర్మన్ లింగాల**



**ప్రజాపక్షం/బోనకల్:** కాంగ్రెస్ నాయకులు ప్రజలకు గొప్పలు చెప్పి ప్రజలకు తిప్పలు తెచ్చారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని పార్టీ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్‌రావు నివాసంలో విలేకరుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కమలరాజు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో ప్రజలకు రంగుల ప్రపంచాన్ని చూపిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలోని నెట్టిందని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి దేవుని సాక్షిగా బాండు రాసి ప్రమాణం చేసి ప్రచారం చేశాడని అన్నారు. దీంతో పాటు కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తామని అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్‌కార్డు కూడా అందజేయలేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క కొణిజర్ల మండలంలో గ్రామసభలో మాట్లాడటం అవివేకమని అన్నారు. 2021లో భట్టీ చేతుల మీదుగా ఐదు మండలాల్లో రేషన్‌కార్డులు పంపిణీ చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి అబద్దాలు మాట్లాడిన ఘనత భట్టికే దక్కిందని అన్నారు. నియోజకవర్గంలో 131 గ్రామపంచాయతీలతో పాటు మధిర మున్సిపాలిటీలో 22 వార్డులు ఉన్నాయని, కేవలం ఐదు చిన్న పంచాయతీలలో సంక్షేమ పథకాలు కోసం ఎంపిక చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శమని అన్నారు. ఇంకా 126 గ్రామ పంచాయతీలకు, మధిర మున్సిపాలిటిలోని 22 వార్డులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసాలు అందించాల్సి ఉందని, ఐదు గ్రామపంచాయతీలలో పథకాలు అందించడానికి ఒకటిన్నర యేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. మధిర నియోజకవర్గంలో కేసీఆర్ 79వేల మందికి ఒకేసారి రైతు బంధు నగదు జమ చేసిన ఘనత ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదు మండలాల్లో 4175 మందికే రైతుభరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ నెల 26వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా పథకాలు వస్తాయని చెప్పి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని ప్రజలను మరోసారి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎం భట్టీ తన స్వంత నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అందజేత కార్యక్రమంలో కన్పించకుండా పక్క నియోజకవర్గ కార్యక్రమంలో పాల్గొనడం దారుణమని అన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత నిజమో..కాంగ్రెస్ నాయకుల మాటల్లో అంతే నిజం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామసభల్లో నిలదీస్తుంటే ప్రతి పక్ష పార్టీలను విమర్శిస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బిఆర్ఎస్ పక్షాన ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కొనకంచి నాగరాజు, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, పారా ప్రసాద్, తన్నీరు పుల్లారావు, కంచర్ల బాబు, రాజారావు, జెడి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలేవీ..?

**రోజురోజుకు రోడ్లపైకి వస్తున్న వ్యాపార సముదాయాలు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు ఎక్కడ, ఎందుకంటే మున్సిపాలిటీ పరిధిలోని స్నాక రింప రోడ్డు నుండి శాంతినగర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైన్ దాటి కొంతమంది వ్యాపార సముదాయాల నిర్వాహకులు ముందుకు వచ్చి పుట్‌పాత్ లేకుండా చేస్తున్నారు. ఇలా పుట్‌పాత్‌పై వ్యాపార సముదాయం ఏర్పాటు చేయడంతో పాటు రేకులు నిర్మాణం చేపట్టడంతో పాదచారులకు ఇబ్బందికరంగా మారింది. ఎందుకంటే గతంలో వైరా మున్సిపాలిటీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైన్ దాటి ముందకు వచ్చిన వ్యాపార సముదాయాలపై అప్పటి కలెక్టర్ గౌతమ్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో వాటిని తొలగించారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత మరల ఎవరికి వారే పుట్‌పాత్‌ఆక్రమణలు రోడ్డుకు ఇరుప్రక్కల ఉన్న డ్రైనేజీలు దాటి వచ్చి వ్యాపార సముదాయాలు పెట్టడంతో ఇటు పాదచారులకు అటు కొంతమంది వ్యాపారులు కూడా ఇబ్బందికరంగా మారాయి. కొంతమంది వ్యాపార సముదాయాలు కనిపించకుండా షాపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో మున్సిపాల్ అధికారులు రోడ్డుకు ఇరుప్రక్కలా డ్రైన్ దాటిన వచ్చిన వారిపై చర్యలు తీసుకునేందుకు షాపు టు షాప్ తిరిగి సమాచారం అందించినప్పటికి నేటికి దానిపై ఎలాంటి కార్యరూపం దాల్చలేదు. ఇలా అయితే మున్సిపాలిటీలో పాదచారులకు రక్షణ ఎక్కడ ఉంది. ఎందుకంటే డ్రైనేజీలు దాటి వచ్చి ఆక్రమణలతో పాటు వ్యాపార సముదాయాలు కొనసాగించడంలో బాటసారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని కూడా భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని వైరా మున్సిపాలిటీ పరిధిలో రోడ్డుకు ప్రక్క డ్రైనేజీలు దాటి వ్యాపార సముదాయాలు కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకొని పుట్‌పాత్ దాటకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మకమిటీ ఛైర్మన్‌గా కర్నాటి నియామకం



**ప్రజాపక్షం/బోనకల్:** మధిర నియోజవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్‌గా మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన కర్నాటి రాంకోటేశ్వరరావును మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన కలకోట సోసైటీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. డిప్యూటీ సిఎం భట్టీవిక్రమార్క మల్లుకు అనుచరుడిగా ఉన్న తనకు ఈ పదవి దక్కటంపై కర్నాటి రాంకోటేశ్వరరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పదవి రావటం పట్ల పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, భద్రునాయక్, బిపి నాయక్, మర్రి ప్రేమ్‌కుమార్, చేబ్రోలు వెంకటేశ్వర్లు, గూడ నరసింహశాస్త్రిలు హార్షం వ్యక్తం చేశారు.

# పథకాల ఆన్‌లైన్ పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన ధరఖాస్తుల ఆన్ లైన్ నమోదు నుశర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తో ప్రత్యేక రివ్వూ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు సంబంధించి అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా వాటికి సంరక్షణ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మల్టీపర్పస్ వర్కర్స్ వేతనాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్ శివ, ఈజీఎస్ ఏపివో సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, టీఏ లు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# డీఈవో అక్రమాలపై విచారణ జరిపించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమాల పై విచారణ జరిపించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ లో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. డీఈవో తీరు పై రాష్ట్ర, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కు 36 మంది స్పౌజ్ ఉపాధ్యాయులు 45 మంది పరస్పర బదిలీలలో జిల్లా కు వస్తే నేటికి వారికి నియామకపు ఉత్తర్వలు ఇవ్వలేదని ఆరోపించారు. గత బదిలీలలో కూడ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. డీఈవో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వర్క్ అడ్జస్మెంట్ పేరుతో వందలాది మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్ పెట్టి నిబంధనలకు నీళ్లు వదిలారని అన్నారు. డిప్యూటేషన్లు పెట్టిన ఉపాధ్యాయుల స్థానంలో కొత్త ఉపాధ్యాయుల నియామకం జరిగినా వారిని రిలీవ్ చేయకుండా నిమ్మకునీరెత్తిన్నట్లు గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు అనేక సమస్యలను ఎదుర్కుంటున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయు బదిలీల కౌన్సిలింగ్ లో నిబంధనలు పాటించాలని కోరారు. అదే విధంగా జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి రామారావు, చీనా, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులను బిచ్చగాళ్లగా చూడొద్దు

**-రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు**




**ప్రజాపక్షం/కొణిజర్ల :** రేయనక పగలనక ఎండకు వానకు కష్టపడి పండించి దేశానికి అన్నం పెట్టే రైతులను బిచ్చగాళ్లను చూసినట్లు చూడొద్దని రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిదిలోని రామనర్సయ్యనగర్‌లో మంగళవారం సలీంఖాన్ అధ్యక్షతన జరిగిన రైతుసంఘం గ్రామశాఖ మహాసభలో వారు మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేకపోవడంతో రైతులు అప్పులపాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రైతుసంక్షోభంనుంచి రైతులను కాపాడుకోవాలంటే పంటకు గ్యారంటీ మద్దతుధర కల్పించాలని అన్నారు. కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సోమనాథన్ కమిటి సిఫారసు అమలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అటవీహక్కుల చట్టం ద్వారా పోడుభూములకు పట్టాలు ఉండి వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు జెఎల్‌జి బ్యాంకు రుణాలను మాఫి చేయాలని అన్నారు. ఈ మహాసభలో సంఘం జిల్లా నాయకులు దొబ్బల కృష్ణ, కొండా రామకృష్ణ, కంపసాటి వెంకన్న, గుగులోత్ శ్రీను, మంగీలాల్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, భూక్యా శోభన్, ధర్మసోత్ లక్యా, కృష్ణ, సోనా తదితరులు పాల్గొన్నారు. రైతుసంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా పఠాన్ సలీంఖాన్, ప్రధానకార్యదర్శిగా గుగులోత్ శ్రీనుతోపాటు 11 మందిని కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తపాలా సేవలు ప్రజల ముంగిట్లో ..

### -170 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర
### -ఫిబ్రవరి ఒకటిన తపాలా జీవిత బీమా దినోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం :** తపాలా సేవలను మరింతగా ప్రజల ముంగిటకు తీసుకురానున్నట్లు పోస్టల్ ఎస్పి వి. వీరభద్రస్వామి తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద తపాలా వ్యవస్థగా భారతీయ తపాలా శాఖ గుర్తింపుపొందిందని 164972 పోస్టాఫీసులతో శాఖ పనిచేస్తుందని ఆయన తెలిపారు. తపాలా బీమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక సామాజిక రంగాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిందన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నిరంతరం మారుతున్న దశలో 141 సంవత్సరాల క్రితం తపాలా శాఖ జీవిత బీమాను ప్రారంభించిందని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్థిక సంబంధమైనటువంటి సేవలు, సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పొదుపు పథకాల ద్వారా ప్రజల ఆర్థిక ఉన్నతికి సహకారం అందిస్తున్నామన్నారు. పోస్టాఫీసు ద్వారా అందిస్తున్న తపాలా జీవిత బీమా , సురక్ష, సంతోష్, సువిధ, సుమంగల్, యుగల్ సురక్ష, బాల జీవన్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వీరభద్రస్వామి కోరారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్‌ను జయప్రదం చేయండి



**ప్రజాపంక్షం/కొణిజర్ల :** వచ్చేనెల 4,5 తారీకుల్లో భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఖమ్మం జిల్లా నాయకులు శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం కొణిజర్లలో పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థుల తరుపున గొంతువిప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగం బలోపేతానికి ఏమాత్రం దృష్టి సారించడంలేదని అన్నారు. గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు ప్రాణాలు పోతుంటే అత్యున్నతన్యాయ స్థానం మందలించే స్థితికి విద్యావ్యవస్థ దిగజారిపోవడం దారుణం అని అన్నారు. ఫీజు రీఎంబర్స్ విడుదల చేయకపోవడంవలన రూ 7500 కోట్లకు పైగా ఉన్న బకాయిలను చెల్లించకపోవడం దారుణం అని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్‌లో భవిష్యత్ ఉద్యమ రూపకల్పన చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మండల నాయకులు ప్రసాద్, వెంకటేష్, హరీష్, సందీప్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తు న్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా తదితర పథకాలను ప్రకటించి అమలు చేయడంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు, మూడు ఎకరాల భూమి ఇచ్చిన పాపాన పోయారా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, బోజ్యానాయక్, గోవిందరెడ్డి, ఫజల్ భక్ష, సారేపల్లి శేఖర్, బొర్రా సురేష్, ఎస్‌డి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ



**ప్రజాపక్షం/కొణిజర్ల :** రైజ్ అభ్యుదయ సేవాసమితి వైరా వారి ఆధ్వర్యంలో మండల పరిదిలోని లాలాపురంలో వృద్దులు, వితంతువులకు సుమారు రూ 15 వేలు విలువగల దుప్పట్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా కల్లూరు ఎంపిటి ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతు చిరంజీవి కట్టా దేవిశ్రీ పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం గొప్పవిషయం అని అన్నారు. పేదలకు ఇలాంటి సహాయసహకారాలు చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన వస్తువులు పంపిణీ, పాఠశాలల్లో నోటుపుస్తకాలు, పరీక్షసామాగ్రి, నిస్సహాయంగా ఉన్న వృద్దులకు నిత్యావసర సరుకులు పంపిణీచేయడంఈ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సంస్థసభ్యులు ఎంపి దాస్, శోభన్, లబ్దిదారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

### -ఆధునీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మంజిల్లాలో ఉన్న భక్తరామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయాలని, సైడ్ ఫ్యాన్లను తొలగించి ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. వెనక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. కళాక్షేత్రంలో సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండాలన్నారు. ప్రేక్షకులకు ఇబ్బందులు కలుగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఈఈ వెంకటరెడ్డి, డిఈ మహేష్, అధికారులు పాల్గొన్నారు.

**మహిళా మార్ట్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్...**

మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయనున్న భవనాన్ని పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు వీలుగా మహిళా మార్టును ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంజిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసేవిధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళా స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ స్టోరీ రూపంలో ప్రొడక్ట్ పక్కన ప్రదర్శించేవిధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్‌లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళా మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నీచర్ ఇతర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఫిబ్రవరి మూడో వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యేవిధంగా కార్యాచరణ చేయాలన్నారు. ఖమ్మంజిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని సూచించారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, అదనపు డిఆర్‌డివో నూరుద్దీన్, ఇంచార్జి ఎస్సి కార్పోరేషన్ ఈడి నవీన్‌బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

### -మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంక మోగిస్తామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు అన్నారు. మండల పరిధిలోని దామరచర్ల ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. గ్రామ సభల్లో అమలు గాని హామీలపై బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం ఎంత వరకు సబబు అన్నారు. బిజెపి ప్రభుత్వంలోని ఈడీ సంస్థ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో సోదాల్లో పట్టుబడ్డ డబ్బును ఎక్కడికి వెళ్లాయో చెప్పటం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి రెండు కలిసి దోబూసులాడుతున్నాయని అన్నారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎటువంటి హాని జరిగినా సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గుండాల దాడిలో గాయపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. హామీలలో భాగంగా రైతులకు, రైతుబందు రూ 15వేలు ఇస్తామని చెప్పి రూ 12వేలు ఇస్తామనటం రైతులకు మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఉగ్ర పూజ ప్రకాష్‌రావు, ధారా బాబు, కొణకండ్ల వెంకటరెడ్డి, నరుకుళ్ళ సత్యనారాయణ, నల్లమోతు వెంకట నారాయన, భూపతి రమేష్, సూరా వెంకటేశ్వర్లు, ఉన్నావ్ నాగరాజు, సత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సూపర్ బజార్లను అభివృద్ధి పరచాలి

### కార్మికులకు మెరుగైన సేవలు అందించాలి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కార్మికుల గృహ అవసరాలను తీర్చడానికి సూపర్ బజార్లను అభివృద్ధి పరచాలని ఏఐటియూసీ నాయకులు వంగా వెంకట్, ఏస్వి రమణ మూర్తి మంగళవారం సింగరేణి సిఎండి బలరాం ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాటి సిఅండ్ ఏండి బిఎన్ రామన్ మొదట కొత్తగూడెం లో సూపర్ బజార్ ను స్థాపించి అన్నీ రకాల వస్తువులను ఒకే చోట లభించేలా చేశారని, ఈ సూపర్ బజార్ల నిర్వహణకు ఒక ఏండి ని కూడా నియమించారని, ఈ సూపర్ బజార్లు ఇప్పుడు కార్మికుల అవసరాలకు తగ్గట్టుగా సేవలు అందించలేక పోతున్నాయని, వాటిని అభివృద్ధి పరచి సరైన పాలనాధికారులను నియమించి కార్మికుల కుటుంబాల అవసరాలను తీర్చాలని తెలిపారు. సూపర్ బజార్లకు ఎన్నికలు జరపాలని, పాలకమండలి లేక అభివృద్ధి పనులు కుంటుపడి నిర్వహణ లోపంతో నడుస్తున్నాయని అన్నారు. సూపర్ బజార్ కార్మికులకు పే రివిజన్, ఏరియర్స్ చెల్లించాలని, అర్హత కలిగిన సిబ్బందిని నియమించాలని, సూపర్ బజార్లను కంప్యూటరైజేషన్ చేయాలని కోరారు. డిజిటల్ పేమెంట్ సిస్టమ్ ను అమలు చేయాలని, అవినీతిని నిర్మూలించాలని, రామవరం లో పాతబడిన సూపర్ బజార్ స్థానం లో కొత్త కాంప్లెక్స్ నిర్మించాలని, అన్నీ రకాల సరుకులు అందుబాటులో ఉంచడానికి బడ్జెట్ సపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. ఎల్పి గ్యాస్ కొరత లేకుండా సక్రమంగా కస్టమర్లకు సరఫరా అయ్యేలా చేయాలని సి అండ్ ఏండి ని కోరారు. సానుకూలంగా స్పందించిన సి అండ్ ఏండి సూపర్ బజార్ల అభివృద్ధికి చర్యలు తీసుకొని, కార్మికులకు మెరుగైన సేవలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# వైరా మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు స్వాధీనం

### -98 సర్వే నెంబర్ వద్ద సూచికల బోర్డులు ఏర్పాటు
### -గుట్ట రిజిస్ట్రేషన్ రద్దుకు రెవెన్యూ అధికారులు సిద్ధం
### -కదిలించిన ప్రజాపక్షం వరుస కథనాలు







**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో 98 సర్వే నెంబర్ ప్రభుత్వ గుట్ట వద్ద మంగళవారం రెవిన్యూ అధికారులు ఇది ప్రభుత్వ స్థలం ఎవరైనా ఆక్రమణకు పాల్పడితే సహించేది లేదని సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. 98 సర్వే నెంబర్‌లోని గుట్ట వద్దకు వెళ్లిన తహశిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌బాబు, ఆర్ఐ మెచ్చా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రెవెన్యూ అధికారులు ఆక్రమణలపై మంగళవారం కదం తొక్కారు. 98 సర్వే నెంబర్ ప్రాంతంలో ఆక్రమణకు పాల్పడితే సహించేది లేదని, తప్పుడు ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై కూడా చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. 98 సర్వే నెంబర్‌లో ఆక్రమణపై ప్రజాపక్షం దినపత్రికలో గత కొన్ని రోజులుగా వరుస కథనాలు ప్రచురించడం జరిగింది. ఈ కథనాలతో స్పందించిన అధికార యంత్రాంగం గుట్ట ఆక్రమణ వద్ద సర్వేను నిర్వహించి ఆక్రమణ జరిగిన మాట వాస్తవమని నిర్ధారించారు. ఈ గుట్ట ఆక్రమణకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయనున్నట్లు సమాచారం. 98 సర్వేనెంబర్‌లో గుట్ట ప్రక్కన ఉన్న కొణతం రామిరెడ్డి, అచ్చమ్మ పేరు మీద 275.55 గజాలు భూమి ఉంటే ఆ భూమిని ఎలాంటి పత్రాలు లేకుండా అప్పటి కమీషనర్ సహాయంతో తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి 709.55 గజాలుగా రిజిస్ట్రేషన్ చేశారు. అంటే 434 గజాల ప్రభుత్వ గుట్టను తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం సాయి ప్రియాంక పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. దీనిపై రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి సర్వే నిర్వహించి ప్రభుత్వ గుట్ట పూర్తిగా ఆక్రమణకు గురైందని శీలం సాయి ప్రియాంక పేరు మీద ఉన్న 275.5 గజాల భూమిని 709.5 గజాలుగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని నిర్ధారించారు. దీంతో రెవెనూయ అధికారులు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. సాయిబాబా గుడికి వెళ్లే రోడ్డు మూల మీద గుట్ట ప్రక్కన వేసిన రేకుల షెడ్డుపై కూడా అధికారులు చర్యలు ప్రారంభించారు.

**రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు....**

ప్రభుత్వ గుట్టను రిజిస్ట్రేషన్ చేయడం పట్ల రెవెన్యూ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ గుట్ట రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు సిఫార్సు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే 98 సర్వే న ఎంబర్ 98లో ఉన్నగుట్టతో పాటు మరోపక్క రేకులు షెడ్ వేసిన ప్రాంతాలను రెవెన్యూ అధికారులు పరిశీలించి బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ భూములు ఆక్రమణపై జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్, ఆర్‌డివో గరిడి నర్సింహారావు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ వైరాలో మున్సిపాలిటీలో 98 సర్వే నెంబర్‌లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు తప్పుడు రిజిస్ట్రేషన్‌ను చేసిన వారిపై కూడా చర్యలు తీసుకునేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు.

# టిఎన్‌టియూసి గెలుపు తథ్యం

### -టిఎన్‌టియూసితోనే కార్మికుల అభివృద్ధి




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** టిఎన్‌టియూసి గెలుపు తథ్యమని, టిఎన్‌టియూసి మిత్రపక్షాలతోనే కార్మికుల అభివృద్ధి సాధ్యమని తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిన నరసింహులు అన్నారు. ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్‌టియూసి విజయాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. ఐటిసి కర్మాగారం గేటు ఎదుట సోమవారం రాత్రి నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఎన్‌టియూసి నాయకులకు కార్మికుల సమస్యల మీద పూర్తి అవగాహన ఉందన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందాలు చేసిన ఘనత తమదే అన్నారు. టిఎన్‌టియూసిని అధిక మెజారిటీతో గెలిపించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. టిఎన్‌టియూసి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకే బోస్ మాట్లాడుతూ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యుల అభ్యున్నతే తమ ధ్యేయమన్నారు. మంచి, మెడికల్ స్కీమ్‌తో పాటు ఉత్తమ రిటైర్మెంట్ బినిఫిట్లు అందించామన్నారు. టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ డిపెండెంట్ స్కీమ్ ప్రవేశపెట్టి కార్మికులకు మేలు చేశామని వివరించారు. కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వాన్ని గెలిపించాలన్నారు. అనంతరం ఐటిసి టిఎన్‌టియూసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ తాము నూతన పథకాలు ప్రవేశపెడుతుంటే ఇతర సంఘాలు వాటికి కోత పెడుతున్నాయన్నారు. తమను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి ముందు భద్రాచలం నుండి సారపాక వరకు ద్విచక్ర వాహనాలతో భారీగా ప్రదర్శన చేపట్టారు. సమావేశం అనంతరం ఎన్నికల మ్యానిఫెస్టోను ఆవిష్కరించారు. ఈసమావేశంలో వి రత్నాకర్‌రావు, ఎం ప్రసాద్, గల్లా నాగభూషయ్య, చావా మహేశ్వరరావు, కూరపాటి శ్రీనివాసరావు, ఎండీ అజీజ్, వేణు, వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతి, కోడాలి శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** యస్‌పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్ ఆధ్వర్యంలో వివిధ ఏరియాల 26 మంది సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం నుండి నాలుగు రోజులపాటు జరుగు 48వ బ్యాచ్ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవం యస్‌పిసి ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యండి.జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, యస్‌పిసి విభాగములో వృత్తి నైపుణ్యం మెరుగు పరచేందుకు శిక్షణ అవసరమని గుర్తించిన యాజమాన్యం 2006వ సంవత్సరం నుండి కొత్తగూడెం కేంద్రంగా వృత్తి శిక్షణనివ్వడం జరుగుతుందని అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. ప్రతి యూనిఫాం సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్‌పిసి విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్‌లో శిక్షణనివ్వడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల శిక్షణా కాలంలో కోర్స్‌లో ట్రాఫిక్ కంట్రోల్ ఆవశ్యకత, ట్రాఫిక్ పాయింట్‌మన్ విధులు, ట్రాఫిక్ రూల్స్, రెగ్యులేషన్స్, హ్యాండ్ సిగ్నల్స్, మాండేటరీ, కాషనరీ, సిగ్నల్స్ పై పూర్తి అవగాహన, ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం తదితర అంశాల గురించి అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధించడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ కంటోల్ డ్యూటీ జీవితానికే కాక, మనందరి నిజ జీవితానికి కూడా ఉపయోగకరమైనదని, ట్రాఫిక్ రెగ్యులేటరీ విధానము, హ్యాండ్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాల గురించి పూర్తి అవగాహన అందరికి ఉన్నపుడు రోడ్డు ప్రమాదాలను నివారించుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న విధి విధానాల ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో డి.నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల తనిఖీ



**ప్రజాపక్షం/కరకగూడెం:** మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. మేము ప్రకారం పిల్లలకు కావాల్సినవన్నీ పెట్టాలని సూచించారు. లేని యెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల విద్యార్థులకు సక్రమంగా బోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరరావు, వార్డెన్ శేఖర్, ఎంపిడిఓ కుమార్, ఎంఈఓ మంజుల, ఆర్ఐ పోలేబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.

## టిఎన్‌టియూసి యూనియన్ గెలుపునకు మద్దతుగా పాదయాత్ర



**ప్రజాపక్షం/మణుగూరు:** తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు పోదుతూరి హరిబాబు, కాటిబోయిన మల్లయ్యలు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్న నందమూరి తారక రామారావు సాక్షిగా, 31/01/25న జరిగే యూనియన్ గుర్తింపు ఎన్నికలలో సారపాక లో గల ఐటీసీ పిఎస్‌పిడి బిసిఎం యూనిట్ పేపర్ బోర్డ్ యూనియన్ గుర్తింపు సంఘం టిఎన్టియుసి యూనియన్ గెలుపుకై సారపాక టిఎన్టియుసి అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ నాయకత్వం వహించే తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైన టిఎన్టియుసి కార్మిక గుర్తింపు యూనియన్ ఎన్నికలలో విజయం సాధించాలని శ్రీ భద్రాచల శ్రీ సీతారామచంద్రమూర్తి సన్నిధికి మణుగూరు నుండి కాలినడకన వచ్చి మొక్కు చెల్లించుకుంటామని టిఎన్టియుసి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా రాములవారికి విన్నవించుకున్నారు.

## వంశరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా సరోజ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వంశరాజ్ సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలోమంగళవారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన మాస్టర్ టైలర్ కర్నాటి జానకి రామారావు సతీమణిని తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం మహిళా విభాగ ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందం పాండులు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కర్నాటి సరోజ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె లక్ష్మి, సత్యం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కర్నాటి కళ్యాణిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వినుకొండ వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, యువజన సంఘ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముసలయ్యపై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పాల్వంచలోని శ్రీనివాస కాలనీకి చిటికెన ముసలయ్యపై దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని బూర్గంపాడు రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేశారు. లక్ష్మీ పురంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తనకు ఉన్న వ్యవసాయ భూమిలో పంటకు నీరు పెట్టేందుకు వెళ్లిన ముసలయ్యపై పాల్వంచకు చెందిన పలువురు కర్రలతో మూకుమ్మడిగా దాడి చేసి, కింద పడేసి తొక్కి, విచక్షణా రహితంగా కొట్టారని ఆరోపించారు. ఈవిషయంపై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే ఎఫ్ఐఆర్ చేయాలని డిమాండ్ చేశారు. ముసలయ్య కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, తమ భూమిని అప్పగించి, పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గడ్డ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నిమ్మల నాగేష్, అప్పారావు, దుర్గారావు, తాటికొండ కృష్ణ, మంచినీళ్ల కృష్ణ, శ్రీను, ఉపేందర్, కేకే శ్రీను, లక్ష్మీ పురం రజకులు పాల్గొన్నారు.

## రజకులపై జరిగే దాడులను ఖండించండి

**ప్రజాపంక్షం/కొణిజర్ల :** రజకులపై జరిగే దాడులను ప్రతిఒక్కరు ఖండించాలని రజక వృత్తిదారులసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచపట్టణానికి చెందిన చిటికెన ముసలయ్య పంటకు నీళ్లు పెట్టేందుకు వెళ్లగా పాల్వంచకు చెందిన కొంత మంది కలిసి కర్రలతో దాడిచేసి కిందపడేసి తొక్కడంవలన తీవ్రగాయాలయ్యాయని పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారని తెలిపారు. దాడి చేస్తుంటే అడ్డు వెళ్లి కందుకూరి రాము, కృష్ణతేజలను కూడా కర్రలతో కొట్టారని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన సముద్రాల సైదులు, సముద్రాల రామకోటి, కోటిపల్లి సాయిబాబు మరికొంత మందిపై పాల్వంచపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.

# తప్పుడు డెత్ సర్టిఫికెట్‌తో రిజిస్ట్రేషన్

**-గుండ్రాతిమడుగు సెక్రటరీల పేరుతో సర్టిఫికెట్ జారీ**
**-ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి డాక్యుమెంట్‌రైటర్‌తో ఒప్పందం**


FORM NO-6
See Rule 8
DEATH CERTIFICATE
(ISSUED UNDER SECTION 12/17)
This is to certify that the following information has been taking from the original record of death ...
Gp. Gudrathi Madugu
Kooniyela ... District Khammam
of state Telangana
Name Battula Venkateswarlu
Name of Father / Husband B. Ramulu
Male
22-03-2016
BC colony Gudrathi Madugu
06
30/03/16
Signature ... Panchayat Secretary ...
Seal
Date
No disclosure shall be made of particulars regarding the cause of death as entered in the Register ... to Section 17 (1)

ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని గుండ్రాతిమడుగు గతంలో మున్సిపాలిటీ కాకముందు గుండ్రాతిమడుగు పంచాయతీగా ఉండేది. వైరా మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత గుండ్రాతిమడుగులోని బిసి కాలనీ వైరా మున్సిపాలిటీలో విలీనం అయింది. మున్సిపాలిటీలో పనిచేసి ఓ వ్యక్తి తప్పుడు డెత్ సర్టిఫికెట్లు ఏర్పాటు చేసి తానే స్వయంగా డెత్ సర్టిఫికెట్లపై వ్రాసి డెత్ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్‌లకు కారకుడు అయ్యారు. వివరాల్లోకి వెళితే వైరా మున్సిపాలిటీ పరిధిలోని రిజిస్ట్రేషన్‌కు సంబంధించి అప్పటి సబ్ రిజిస్టర్ కరుణ ఉన్న సమయంలో మున్సిపాలిటీలో పనిచేసి ఓట్‌సోర్సింగ్ ఉద్యోగి ఒక డాక్యుమెంట్ రైటర్‌తో లోపకారిక ఒప్పందాలు ఏర్పాటు చేసుకొని అధిక సంపాదన ధ్యేయంగా భావించి తప్పుడు పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ పర్వాన్ని ఆ డాక్యుమెంట్ రైటర్‌తో కలిసి కొనసాగిస్తున్నాడు. అయితే రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 2016,2017లో ఇద్దరు గ్రామపంచాయతీ సెక్రటరీలు పేరుతో డెత్ సర్టిఫికెట్లు ఇచ్చినట్టు సృష్టించి వాటితో రిజిస్ట్రేషన్ పర్వానికి తెర లేపారు. జరిగిన రిజిస్ట్రేషన్ కూడా నిబంధనలకు విరుద్ధంగానే జరిగినట్లు సమాచారం. ఇలా తప్పుపు డెత్ సర్టిఫికెట్ల సృష్టించి అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్‌లకు తెరలేపుతున్నారని వాదన. గత కొన్ని సంవత్సరాలుగా వైరా మున్సిపాలిటీలో వినిపిస్తుంది. ముఖ్యంగా తప్పుడు రిజిస్ట్రేషన్‌లకు మున్సిపాలిటీలో పనిచేసే కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డాక్యుమెంట్ రైటర్లతో ఒప్పందాలు పెట్టుకొని వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తప్పుడు రిజిస్ట్రేషన్ పర్వాన్ని కొనసాగిస్తున్నారు.

# మార్చి ఒకటిన భవన నిర్మాణ కార్మిక మహాసభ : బిజి క్లెమెంట్

**-ఆహ్వాన సంఘం ఏర్పాటు**




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : మార్చి ఒకటో తేదీన భవన నిర్మాణ కార్మిక, అనుబంధ సంఘాల మహాసభ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో జరుగుతుందని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు, అనుబంధ రంగాలలో పనిచేస్తున్న వారు హాజరై మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో తెలంగాణరాష్ట్ర భవన నిర్మాణ, అనుబంధ రంగ కార్మికుల సంయుక్త సమావేశం నిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిజి క్లెమెంట్ మాట్లాడుతూ భారతదేశంలో పట్టణీకరణ, నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో భవన నిర్మాణంపై ఆధారపడిన కార్మికుల సంఖ్య క్రమేపి పెరుగుతూ వచ్చిందన్నారు. కార్మికుల సంఖ్య పెరగడంతో పాటు సమస్యలు కూడా పెరిగాయని శ్రమ దోపిడీ పెరిగిందని ఆరోపించారు. ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నాయని క్లెమెంట్ ఆరోపించారు. ఏఐటియుసి నేతలు ఇంద్రజిత్ గుప్తా, గురుదాస్ దాస్ గుప్తా తదితరుల పోరాట ఫలితంగా దేశంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటైందని కాని బోర్డు ద్వారా అందాల్సిన సంక్షేమం అందడం లేదని క్లెమెంట్ ఆరోపించారు. గత ప్రభుత్వం కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న రూ. 1,000 కోట్లను తీసుకుని కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించిందని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు మహాసభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, కార్యదర్శిగా రావుల హన్మంతరావు, కోశాధికారిగా గాదె లక్ష్మి నారాయణ, ప్రతినపు రామనాథం, జొన్నలగడ్డ వెంకన్న, నిమ్మటూరి రామకృష్ణ తదితర 30 మందితో కలిపిఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, ఎస్‌కె చాంద్‌పాషా, వీరభద్రం, ప్రసాద్, మౌర్యా, బీరెల్లి కృష్ణ, మాలకొండయ్య, మాడుగుల నాగేశ్వరరావు, కళావతి, సత్తార్, నాగులమీరా, చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతునేస్తంలో పాల్గొని అపోహాలు నివృత్తి చేసుకోండి

**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**



ప్రజాపక్షం/కొణిజర్ల : మండలాల్లోని రైతువేదికల్లో ప్రతి మంగళవారం జరిగే రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వ్యవసాయం మీద ఉన్న అపోహలను నివృత్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తెలిపారు. మండల పరిదిలోని తనికెళ్ల రైతువేదికలో మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, రైతులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కత్తెర పురుగు లార్వా మొక్కజొన్న ఆకులను, కాండాన్ని తింటుందని తెలిపారు. మొక్కను ఎక్కువగా ఆశించి తినటం వలన ఆకులు పూర్తిగా నష్టపోయి కేవలం కాండం మాత్రమే మిగులుతందని తెలిపారు. రెక్కలపురుగు రోజుకు 100 కిలోమీటర్ల వరకు ప్రయాణించేసామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. మొక్కజొన్నతోపాటు పొద్దుతిరుగుడు తదితర పంటలుతోపాటు సుమారు 50 నుంచి 100 ఇతర పంటలపై కూడా ఆశిస్తుందని తెలిపారు. నివారణకు గాను లింగాకర్షక బుట్టలు ఎకరానికి 5 బుట్టలు ఉధృతిని బట్టి తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మందు ద్రావణాన్ని మొక్క సుడిలో పడేటట్లు సాయంకాలంవేళ పిచికారి చేయాలని తెలిపారు. అవసరమైనచోట మందులను మార్చుతు 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని స్పష్టంచేశారు. తనికెళ్ల గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ఆఫీస్ టెక్నికల్ ఎంఏఓ అనిల్, రైతులు ఆకుతోట శంకర్‌రావు, షేక్ హుస్సేన్, చల్లా శ్రీను, బాణోత్ రామయ్య, గుమ్మిడెల్లి సైదారావు పాల్గొన్నారు.

# గద్దర్‌ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చడమే..




ప్రజాపక్షం/అశ్వాపురం: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దర్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి డిమాండ్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ అశ్వాపురం మండల ముఖ్య కార్యకర్ల సమావేశంలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధ నౌక గద్దర్‌పై అర్ధరహితంగా బండి సంజయ్ మాట్లాడటంసిగ్గు చేటు అన్నారు. బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్‌కు అవార్డ్ ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. అందుకే బండి సంజయ్ బహిరంగ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ద చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అక్కెనపల్లి నాగేంద్రబాబు, కళ్యాణ్, సురేష్, రమేష్, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కలలు నిజం చేసుకోవాలి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: తమ జీవితంలో ఎంత ఉన్నత స్థాయిలో ఉండాలో అన్న కలలను కని విద్యార్థులు వాటిని నిజం చేసుకోవాలని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడిబిఐ) జనరల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో 8కంప్యూటర్లు,1ఇన్వర్టర్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...విద్యార్థి దశ అనేది ఎంతో ముఖ్యమైనదని, క్రమశిక్షణతో కూడిన జీవిత ఎదుగుదలకు సోపానంగా నిలుస్తుందని అన్నారు. సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవి తల్లిదండ్రులు, ఊరు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మున్ముందు కూడా పాఠశాలకు తమ బ్యాంక్ తరుపునుంచి సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కంప్యూటర్‌లు ఏర్పాటు చేసిన గదిని బ్యాంక్ స్టాఫ్ ఆధ్వర్యంలో రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎన్ గంగాధర్, స్టాఫ్ రేపాకుల వెంకట్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు బి. శివకుమారి, గొల్లగూడెం హెచ్‌ఎం ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి స్వాధీనం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఖమ్మంరూరల్ మండలం తీర్థాల రెవిన్యూ పోలిశెట్టిగూడెం గ్రామంలోని 772సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు భూమిని హనుమదారిగా చేసుకున్నాడని, గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ రవికాంత్ మాట్లాడారు..అసైన్‌మెంట్ స్థలాన్ని అమ్మడం,కొనడం చట్టరీత్య నేరంగా పరిగనించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సతీష్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మిషన్ కళాజాత



ప్రజాపక్షం/పెనుబల్లి: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలతో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలపై కళాజాత కార్యక్రమం పెనుబల్లి మండలంలో మంగళవారం లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏరుగట్ల, భవన్నపాలెం గ్రామాలలో సతీష్, పుల్లారావు కళా బృందంచే జానపద ప్రదర్శనలతో మాత శిశు ఆరోగ్యం, 102 వాహనాల ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, ఇతర రుగ్మతల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే విధంగా గ్రామాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో కళా జాతర నిర్వహించి అవగాహన కల్పించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనేక రకాల వ్యాధుల పట్ల ప్రజలను చైతన్య పరచి ముందస్తు జాగ్రత్తలు, వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా డెమో సాంబశివ రెడ్డి, హెచ్ ఈఓ శ్రీనివాస్ రావు , ఏం ఎల్ హెచ్ పీ సౌజన్య, ఏఎన్‌ఎంలు మంగతాయమ్మ, నాగమణి, కళాకారులు ఆరంపల సతీష్, కళాబృందం పాతకోటి నరసరావు, చేకూరి నాగేశ్వరరావు, నారాటి చంద్రం మోహన్, కొమ్ముర‌మ్మ పెద్దపాక రాము పాల్గొన్నారు.

# వైరస్ సోకి బాయిలర్ కోళ్లు మృతి



ప్రజాపక్షం/పెనుబల్లి: వైరస్ సోకడంతో బాయిలర్ కోళ్లు మృతి చెందాయి. పెనుబల్లి మండలం వీయం. బంజర గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో ఉప్పస్వామి కోళ్ల ఫారం లీజ్ కి తీసుకొని కోడి పిల్లల్ని పెంచుతున్నాడు. గత మూడు రోజుల నుండి కోళ్ల ఫారం లోని కోడి పిల్లలు వరుసగా చనిపోతున్నాయని ఒక సోమవారం రోజే 2000 పైగా కోళ్లు మృతి చెందాయని మొత్తం నాలుగు వేలకు పైగా కోళ్లు ఇప్పటి వరకు మృత్యు వాత చెందాయని రైతు ఉప్ప స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. అదేరోజు కారాయిగూడెం లోని ఓ కోళ్ల ఫారం లో సైతం నాలుగువేల కోళ్లు మృత్యు వాతపడినట్లు యజమానులు తెలిపారు. వైరస్ బారిన పడి కోళ్లు మృతి చెందుతున్నట్లు వెటర్నరీ అధికారులకు తెలపటంతో మంగళవారం పశు సంవర్ధక డాక్టర్ లు పరీక్షించి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. లక్ష రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టి కోళ్లు పెంచుతున్నామని వైరస్ బారిన పడి మొత్తం చనిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దోసపాటి ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం మండల పరిధిలో ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న చవిటిగూడెం నివాసి తిరుమలశెట్టి ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అనంతరం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్, వారి స్నేహితులు కలిసి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. వారి ఔదార్యానికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌కేటి గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, అడ్వకేట్ గురు కృష్ణ, టియల్ నరసయ్య, విశ్రాంతి ఉద్యోగులు ముత్తబోయిన వెంకటేశ్వరరావు, జివస్ రావు, సాయిని శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి తుమ్మల లేఖ

**-రహదారులను విస్తరించాలని మంత్రి తుమ్మల వినతి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ వ్రాశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ లేఖలో ప్రధాన రహదారుల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణం, బ్రిడ్జిల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్ నిర్మాణం, నూతన జాతీయ రహదారుల నిర్మాణం, పాత బైపాస్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. జాతీయ రహదారుల నిర్మాణంతో పక్క రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. దేశంలోనే దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, గిరిజన సంప్రదాయానికి నిలువుటద్దమైన మేడారం జాతర (తెలంగాణ కుంభ మేళా)కు దేశ నలుమూలల నుంచి పర్యాటకులు భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, వ్యవసాయోత్పత్తులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. పర్యాటక అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేంద్ర మంత్రితో పాటు రీజినల్ ఆఫీసర్, నేషనల్ హైవేస్ హైదరాబాద్‌కు కూడా మంత్రి తుమ్మల లేఖ వ్రాశారు. ఖమ్మం నాయుడుపేట జంక్షన్ నుండి మున్నేరు బ్రిడ్జి వరకు నాలుగు లైన్ల రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయాలని కోరారు. ఖమ్మం, అశ్వారావుపేట రోడ్డులో కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట నాలుగు పట్టణాల్లో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సైడ్ కాలువలు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయాలన్నారు.

వైరా వద్ద కట్టలేరు వాగుపై, సత్తుపల్లి వద్ద తమ్మిలేరు వాగుపై బ్రిడ్జిలను విస్తరించి నూతనంగా విస్తరించాలని కోరారు. నూతనంగా 365ఎ జాతీయ రహదారి కోదాడ ఖమ్మం మధ్య నిర్మించడం జరిగిందని గతంలో నిర్మించిన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కోదాడ ఖమ్మం రోడ్డులో వెంకటగిరి నుంచి వెంకటాపురం వరకు రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు. సారపాక నుంచి ఏటూరునాగారం వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని, జగ్గయ్య పేట నుంచి కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ మీదుగా నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని, సారపాక నుంచి రేచర్ల (ఆంధ్రప్రదేశ్) వయా బూర్గంపాడు, వెంకటాపురం, ముల్కలపల్లి, దమ్మపేట, మందలపల్లి, ఆళ్లపల్లి వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చేయాలని కోరారు. వీటి వల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడి అభివృద్ధి జరుగుతుందని లేఖలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో చదవడం గర్వకారణం

**-సృజనాత్మకతను పెంచేందుకే నాలెడ్జ్ ఎక్స్ పో..**
**-తల్లిదండ్రుల కోసం కాదు.. మీ కోసం చదవండి**
**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నందుకు మనమంతా గర్వపడాలని, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు నాలెడ్జ్ ఎక్స్ పో దోహదం చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్. పట్టణంలోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్. గోపి ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులకు నాలెడ్జ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వందేమాతర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు నిర్వాహకులు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన, క్విజ్, నృత్య తదితర పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దయానంద్ మాట్లాడుతూ చిన్నారులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తాము విద్య , వైద్య రంగాలకు పెద్దపీట వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన అనంతరం పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు మౌళిక వసతుల కల్పనలో భాగంగా రూ. కోట్లలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సంవత్సరంలోనే బండి శోభనాచలం జూనియర్ కళాశాలలో నూతన భవనాలను ప్రారంభిస్తామన్నారు. పోటీ పరీక్షలలో నెగ్గలేని వారు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తుంటే, పోటీ పరీక్షలలో నెగ్గిన వారు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్నారని కొనియాడారు. తల్లిదండ్రుల కోసం చదువుకోవద్దని, మీకోసం చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ప్రథమ శత్రువు మొబైల్ అని, మొబైల్ కి దూరంగా ఉండాలని తెలిపారు. జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రతి సంవత్సరం రూ. లక్ష నిధిని, 5 సంవత్సరాల పాటు అందజేస్తానని మాటిచ్చారు. తల్లిదండ్రులను, గురువులను, చదువుకున్న కళాశాలను ప్రేమించాలన్నారు. మంచిగా చదువుకొని, డాక్టర్, లాయర్, పోలీస్, టీచర్ లాంటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటంతో పాటు రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, మట్టా చెన్నారావు, పార్థసారథి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, అశ్వారావుపేట ముస్లిం మైనారిటీ కళాశాల,అంకంపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి కళాశాలల అద్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జల్లా రవీందర్‌కు పివి కాలనీవాసులు మిత్రుల ఆత్మీయ సత్కారం



**ప్రజాపక్షం/మణుగూరుః** పరుగుల పతకాల యోధుడు జల్లా రవీందర్ (టెంట్ హౌస్) కు కార్మిక సంఘాలు పీవీ కాలనీవాసులు, మిత్రులు మంగళవారం మల్లారం కాలనీ కోదండ రామాలయం ఆవరణలో పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐఎఫ్‌టియు నాయకులు యస్ డి నాసర్ పాషా అధ్యక్షతన జరిగిన రవీందర్ ఆత్మీయ సత్కారం కార్యక్రమానికి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్‌టియుసి) మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణం రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పివి కాలనీ వాసి జల్లా రవీందర్ అరవయి నాలుగు ఏండ్ల వయసులో కూడా ఈనెల నాల్గవ తేదీ హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రస్థాయి లాంగ్ జంప్ గోల్డ్ మెడల్, త్రిబుల్ జంప్ లో గోల్డ్ మెడల్, పరుగు పందెంలో బ్రాస్ మెడల్ సాధించటం నేటి యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. అదేవిధంగా ఈనెల 19వ తేదీ హైదరాబాద్ ఉస్మానియా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ లాంగ్ జంప్ బంగారు పతకం త్రిపుల్ జంప్ బంగారు పతకం, వంద మీటర్ల పరుగు పందెంలో బ్రాస్ మెడల్ సాధించారని, ఇవేగాక గతంలో కూడా నలభై కి పైగా బంగారు మరియు ఇతర పతకాలు (మెడల్స్) సాధించి పరుగు పందెం, లాంగ్ జంప్ ట్రిపుల్ జంప్ లో అరవయి నాలుగు ఏండ్ల రవీందర్ ఏ పోటీలో పాల్గొన్న ప్రథమ బహుమతి సాధించి చరిత్ర సృష్టించారని ఇన్ని బంగారు పథకాలు సాధించిన రవీందర్ ఎందుకో తగినంత ప్రచారానికి నోచుకోలేదని రాజుతో పాటు పలువురు వక్తలు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. రవీందర్ ను రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర అథ్లెటిక్, క్రీడా విభాగం గుర్తించాలని అన్ని విధాలుగా తగు ప్రోత్సాహం అందించాలని అభిప్రాయపడ్డారు. రవీందర్ మరెన్నో పథకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన గ్రహీత రవీందర్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యం, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి కూడా ఎంతగానో దోహదపడతాయని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు చిన్నతనం నుంచే ప్రోత్సహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి కృష్ణంరాజు, సిల్వేరు గట్టయ్య, సిహెచ్ అశోక్ ,గుగులోత్ దశరథ్ (ఐ ఎన్ టి యు సి)యస్ డి నాసర్ పాషా, అంగోత్ మంగీలాల్ (ఐ ఎఫ్ టి యు) అంబేద్కర్ యువసేన అధ్యక్షులు పగిడిపల్లి సతీష్, పట్టణ ప్రముఖులు కీసర శ్రీనివాసరెడ్డి, గురు ప్రసాద్, కలగూర శంకర్, ఎండి రియాజ్, అజిత్, ఎండి గాలీబ్ పాషా, వడ్డే శంకర్, ఆర్ వివేక్ కుమార్, చంటి, మాజీ కార్మికులు వర్మ రాజు, పలువురు సింగరేణి కార్మికులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్స్‌కు అమౌంట్ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన ఎన్యూమరేటర్స్‌కు ఇంత వరకు అమౌంట్ ఇవ్వలేదని టీజీటీటీఎఫ్ సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి రాత్రి తొమ్మిదింటి వరకు సర్వే చేశారని, ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా ఎన్యూమరేటర్స్‌కు టార్గెట్ టార్గెట్ అంటూ వెంటపడి అధికారులు సర్వే చేయించుకున్నారని తెలిపారు. ఈ సర్వేలో అంగన్వాడీ టీచర్స్ కూడా ఉన్నారని, వాళ్లు కూడా అమౌంట్‌ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.

## షఫీని పరామర్శించిన ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు షేక్ షఫీ గుండె సమస్యలతో హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్‌లో ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ చికిత్స చేయించుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని వారిని, కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం చేసి వారికి వారి కుటుంబానికి అండగా ఉంటానని, అలాగే ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యేతో పాటు నాయకులు మేదరి టోనీ, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఎండి హనీఫ్, మజీద్ పాషా, తదితరులు ఉన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీని బేషరత్తుగా మాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ కేవలం 25శాతం మాత్రమే ఇచ్చినారని మిగిలిన 75శాతం మంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని లేని పక్ష్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. మహిళలకు 25000రూపాయలు, భూమి లేని రైతులకు సంవత్సరానికి రూ 12వేలు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయంగా రూ 12వేల రూపాయలను అందించాలని, సదూర ప్రాంతాల నుండి చదువు నిమితతం విద్యార్థినిలకు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలలో భాగంగా ఇచ్చినటువంటి స్కూటర్ హామీని నిలబెట్టుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ 3,500 హామీని నిలబెట్టుకోవాలని, రైతు కుటుంబానికి ఇస్తామన్న రెండు లక్షల రూపాయలు సంవత్సరం దాటిన కాని ఇంత వరకు రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెంది కొన్ని చోట్ల ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని, ఈ ఆత్మహత్యలు రాష్ట్ర ప్రభుత్వం హత్యగా భావించలని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా రెండు లక్షల రూపాయల పైన వారిని వారి యొక్క వడ్డీలను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ప్రతి అంగన్‌వాడి సెంటర్‌లో కరివేపాకు, మునగ మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ వారు ఇప్పటికే ప్రతి గ్రామ పంచాయతీ లో అర ఎకరం విస్తీర్ణం లో రైతులతో మునగ మొక్కలు నాటించే కార్యక్రమం గురించి మనకు తెలిసిందే .... ఐతే ఇప్పుడు పొలం లోనే కాకుండా అవి ప్రభుత్వ కార్యాలయాలలో కూడా ఉండేలాగా ముందడుగు వేస్తున్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్ నందు మునగ కరేపాకు మొక్కలను నాటాలని మణుగూరు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి లక్ష్మణరావు మంగళవారం రైతు వేదిక నందు జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మునగాకుతో చాలా ఉపయోగాలు ఉన్నాయని మునగాకు మనం తినే ఆహారం పప్పులో వేసుకోవచ్చని, మునగకాయలు సాంబార్ కి ఉపయోగపడతాయని, కరివేపాకు తాలింపు కు ఉపయోగపడుతుందని వీటిని వాడటం ద్వారా శరీరం దృఢంగా తయారవుతుందని అన్నారు. ఈ మొక్కలు గ్రామపంచాయతీ నర్సరీ నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల రిబ్బన్లతో నిరసన




**ప్రజాపక్షం/కల్లూరుః** మార్కెట్ కమిటి కార్యాలయంలో ఉద్యోగులు నిరసన కల్లూరు లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. అచ్చంపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి పై దాడి చేయడంపై ఖండిస్తూ నల్లరిబల్లతో విధులు నిర్వహించారు. రైతుల ముసుగులో కార్యాలయంలోకి వచ్చి చైర్మన్ పై దాడి చేయడం పట్ల ఖండిస్తూ ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. రైతుల ముసుగులో మొన్న పరిగి నేడు అచ్చంపేట కార్యాలయం కార్యదర్శి మరియు చైర్మన్ లపై భౌతిక దాడి చేయడం హేయమైన చర్యని కల్లూరు మార్కెట్ కమిటీ పర్యవేక్షకులు జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాత్విక, సంపత్, నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారీ

## -డిఎంఅండ్‌హెచ్‌వో కళావతిబాయి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్‌ను తయారు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కళావతిబాయి తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని మల్లేమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ హెల్త్ ప్రొఫైల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును డిఎం అండ్‌హెచ్‌వో బి. కళావతిబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించేందుకు క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సంబంధించి బిపి, బ్లడ్ గ్రూపింగ్, ఆర్‌బిఎస్, ఎల్ఈడి, ఆర్ఎఫ్‌టి, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, సికిల్ సెల్, డెంటల్, స్కిన్ రీనల్, సిఎన్ఎస్, లంగ్స్, సిబిఎస్ మొదలగు పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆన్‌లైన్‌లో వారి ప్రొఫైల్‌ను ఉంచనున్నట్లు ఆమె తెలిపారు. వైద్యాధికారి ఎన్. బాలకృష్ణ ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐవో డాక్టర్ చందునాయక్, డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ నిలోఫర్ సుల్తానా, హెచ్ఎం జి. కృష్ణవేణి, హెల్త్ కో ఆర్డినేటర్ పిడి బి. కృష్ణయ్య, హెచ్ఈవో ఎం.రాజు, హెచ్ఎస్‌లు మాణిక్యమ్మ, కె బాబు, తిరుమల్‌కుమార్, ఫార్మాసిస్టు చిలకమ్మ, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్‌వోగా బాధ్యతలు స్వీకరించిన పద్మశ్రీ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లా రెవెన్యూ అధికారిణిగా ఎ. పద్మశ్రీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను డిఆర్‌వో పద్మశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.



# మైనార్టీ సంక్షేమ అధికారిగా పురందర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా బోడేపూడి పురందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్థక శాఖ అధికారిగా పని చేస్తున్న డాక్టర్ బోడేపూడి పురందర్‌ను డిప్యుటేషన్ పై ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బోడేపూడి పురందర్ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# ప్రతిఒక్కరూ సంఘటితంగా పార్టీ కోసం పనిచేయాలి

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ప్రతిఒక్కరూ సంఘటితంగా పార్టీ కోసం పనిచేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. మంగళవారం అశ్వారావుపేట సయ్యద్‌మియాజానీ భవన్‌లో సిపిఐ మండల సమితి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాఖా కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు బాధ్యతతో ప్రతినెల శాఖ సమావేశాలను నిర్వహించాలన్నారు. వచ్చే స్థానిక న్నికల్లో మన అభ్యర్థులను గెలుపించుకోవాలని, అశ్వారావుపేట, ఇతర గ్రామపంచాయతీల్లో వీలైనన్ని స్థానాల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని అన్నారు. రుణమాఫీ, రైతుబంధు వంటి పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా చేయాలని ఆయన అన్నారు. దేశంలో దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యచరణపై చర్చించటం జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, ఎటీయూసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, వ్య.కా.సం నాయకులు వగ్గెల అర్జునరావు, చీపుర్ల సత్యవతి, రిజ్వానా దిల్షాన్, ఎఐటీయూసి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మందా కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో మందా కృష్ణమాదిగకి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల మందా కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, కేక్ కటింగ్ చేశారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని మందా కృష్ణమాదిగకు శుభాకాంక్షలు, మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బాణసంచా స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పమ్మి తిరుమలరావు, వెంకట్, కర్ష తిరుమలరావు, రవి, కన్నెగంటి ఉస్సేన్, పూర్ణకంటి రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మధిర మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బండారు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మధిర మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎర్రుపాలెం మండలానికి చెందిన మామునూరు మాజీ సర్పంచ్, బిసి వర్గానికి చెందిన బండారు నర్సింహారావుకు దక్కింది. ఎర్రుపాలెంకు కాంగ్రెస్ నుంచి తొలిసారి మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు విస్తరించి ఉన్న మార్కెట్ కమిటీ ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ నుంచి మధిర మండలంలోని రంగిశెట్టి కోటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగా హన్మంతరావులు నియమితులయ్యారు. ఎర్రుపాలెంకు చెందిన నాయకులు పలు మార్లు ఆశించినా పదవి దక్కలేదు. ఇప్పుడు బిసిలకు కేటాయించటంతో ఎర్రుపాలెం మండలానికి కేటాయించాలని, కాంగ్రెస్ గెలుపులో కీలకంగా నిలిచిన ఎర్రుపాలెంకు ఇవ్వాలని కోరటంతో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ నుంచి తొలిసారి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎర్రుపాలెం మండలానికి చెందిన బండారుకు కేటాయించారు. అలాగే తొలి నుంచి పార్టీకి విధేయులుగా ఉండి కష్టపడిన వారికి డైరెక్టర్‌లుగా ఎంపిక చేశారు. ఎర్రుపాలెం నుంచి డైరెక్టర్‌లుగా గుడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి అనురాధలను నియమించటంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో నూతన కమిటీ ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



# కన్నులపండుగగా నవభారత్ స్కూల్ వార్షికోత్సవం






**ప్రజాపక్షం/పాల్వంచ :** పట్టణ పరిధి నవభారత పాఠశాల 45వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక నవనగర్‌లోని నవకళాభారతిలో సోమవారం సాయంత్రం అంగరంగా వైభవంగా జరిగాయి. ఈ నవకళోత్సవానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ వి.కామాక్షి ప్రసాద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.ఎం.ప్రసాద్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ప్రిన్సిపల్ ఎం.వి.శ్రీనివాస్‌రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం ముఖ్యఅతిధి మాట్లాడుతూ..భద్రాచలం పుణ్యక్షేత్రానికి సమీపంలో ఉన్న ఈ పాఠశాల ఈ జిల్లాకే పరిమితం కాకుండా, విద్యార్థుల ప్రతిభను జాతీయస్థాయికి పరిచయం చేసిందని ప్రశంసించారు. ముఖ్యంగా విద్యార్థి వయసులో విద్యతో పాటు నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశలోనే ఆలోచనలను, ప్రణాళికలను సంసిద్ధం చేసుకోవాలని, దీనికి తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో అవసరమని సూచించారు. తదుపరి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. భూమాత ధరావాహిక, దేశభక్తి నృత్యం, సీనియర్ బాలికల ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బోర్డు పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.శ్రీదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్

# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఫిబ్రవరి 2న పాల్వంచ లో జరుగుతున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చెయ్యాలని టియుసిఐ అనుబంధ టిపిజిపిడబ్ల్యూయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదుల పురం గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రం లోని 12,769 గ్రామపంచాయతీల్లో 60 వేలమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. 2021 సంవత్సరం పిఆర్సీ నివేదిక ప్రకారం అన్నిరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ముప్పై శాతం పిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 60 ను విడుదల చేసిందని గోపాలరావు తెలిపారు.ఈ మహాసభలకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, యాకుబ్ షావలి హాజరౌతారన్నారన్నారు .తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభల లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోపాలరావు పారిశుధ్య కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజశేఖర్, రాయల సిద్దు, తెల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్‌టియుతోనే సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/కల్లూరు:** పిఆర్‌టియు విజయంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి అన్నారు. కల్లూరు లోని సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా త్వరలో జరగనున్న ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరుతూ సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలలో ప్రచారం చేస్తూ కల్లూరులో సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రతినిత్యం ఎన్నో సంవత్సరాలుగా పోరాడే ఏకైక సంఘం పిఆర్‌టియు మాత్రమేనని పేర్కొన్నారు. బదిలీల్లో కౌన్సిలింగ్ విధానం, ఇంక్రిమెంట్లు,ఆరోగ్య భీమా తదితర సమస్యల పరిష్కారం కోసం కొన్ని సంవత్సరాలుగా పోరాడి ఉపాధ్యాయులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత పిఆర్టియు అని పేర్కొన్నారు. నిరంతరం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి సమస్యల సాధనకు పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం అని అన్నారు. .ఈ కార్యక్రమంలో ఆర్ రంగారావు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్ సాహెబ్, రాష్ట్ర బాధ్యులు ఎండి మౌలాని, పఠాన్ రహీం, బోబోలు శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు, పి. మధు ఎం .సురేష్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

